లాస్య కుటుంబానికి రూ.50 లక్షలు ఇవ్వాలి

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం గోడి కొత్తకాలనీలో విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడిన కేతా లాస్య మాధురి, ఆమె తల్లి రమాదేవి కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మాధురి, ఆమె తల్లికి ప్రభుత్వం మరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. తమ ఇంటిపై విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారులకు బాధితులు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా వారు గోడు వినలేదని కుటుంబ సభ్యులు తెలిపారని, దీంతో ఈ సంఘటన చోటు చేసుకుందని వెంకటేశ్వరరావు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికైనా విద్యుత్ వైర్లను తొలగించాలని ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అసంపూర్తిగా ఫ్లైఓవర్ నిర్మాణం

- జొన్నాడ వద్ద రెండేళ్లుగా ఇబ్బందులు
- అసంపూర్తి పనులతో ప్రయాణికులకు ప్రమాదాలు
- పట్టించుకోని హైవే అధికారులు

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ రహదారి 216ఎపై ట్రాఫిక్ నియంత్రణకు, తద్వారా ప్రయాణికుల ఇబ్బందుల పరిష్కారానికి అధికారులు పలుచోట్ల ఫ్లైఓవర్ నిర్మాణాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని మోరంపూడి వద్ద, అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని జొన్నాడ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణానికి 2023 జనవరిలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరి శంకుస్థాపన చేశారు. 2024 జనవరికి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన ప్రకటించారు. ఈ రెండింటిలో మోరంపూడి వద్ద పనులు శరవేగంగా ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేశారు. 2024 చివరలో రాకపోకల కోసం ఫ్లైఓవర్ ప్రారంభించారు. కానీ ఆలమూరు మండలంలోని జొన్నాడ వద్ద ఫ్లైఓవర్ పనులు ప్రారంభించినప్పటికీ, గుత్తేదారు అలసత్వంతో నత్తనడక కొంతకాలం కొనసాగి ప్రస్తుతం నిర్మాణ పనులు నిలిచాయి. రెండు ఫ్లైఓవర్ వద్ద పనులు బేరీజు వేసుకుంటే మోరంపూడి వద్ద పనులు వేగంగా పూర్తి చేశారు.



ఆలమూరు మండలంలో జొన్నాడ సెంటర్ ఫ్లైఓవర్ నిర్మాణ దుస్థితి (ఇన్‌సెట్)లో పనులు చేపట్టకుండా వదిలేసిన రహదారి


ఇంకా పిల్లర్ల దశలోనే

జొన్నాడ వద్ద ఇంకా పిల్లర్లే దశ పూర్తికాని పరిస్థితి నెలకొంది. ఈ జొన్నాడ ఫ్లైఓవర్‌పై ఎందుకంత వివక్ష చూపుతున్నారో అర్థం కావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులతో గడిచిన రెండేళ్లుగా జొన్నాడ సెంటర్ వద్ద ప్రమాదాలకు నిలయంగా మారింది. ఫ్లైఓవర్ పనుల పేరుతో ఎటువంటి నియమ, నిబంధనలు పాటించకుండా వదిలేయడంతో తరచు అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పలువురు మృత్యువాత పడగా, అనేకమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారు. అయినప్పటికీ హైవే అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదు. డివైడర్ దాటే క్రమంలో రోడ్డు ఒక పక్క నుంచి మరొక పక్కకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక రెండేళ్ల సమయం పూర్తయిన పిల్లర్ల నిర్మాణం కూడా కాకపోవడంతో మిగిలిన పనులు ఏ విధంగా సాగనున్నాయో అర్థం చేసుకోవచ్చునని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పలు ప్రదేశాలకు ముఖ్య కూడలి జొన్నాడ సెంటర్

జొన్నాడ సెంటర్ పలు ప్రదేశాలకు వెళ్లే వారికి ముఖ్య కూడలిగా ఉంది. నిత్యం వందలాదిమంది ఇక్కడకు చేరుకొని రాజమహేంద్రవరం, విజయవాడ తదితర దూర ప్రాంతాలకు ప్రయాణిస్తూ ఉంటారు. కనీసం ప్రయాణికులకు బస్సు షెల్టర్ కూడా ఏర్పాటు చేయలేదు. నిర్మాణం పేరు చెప్పి ఉన్న బస్సు షెల్టర్లు పూర్తిగా తొలగించి సర్వీసు రోడ్డును అసంపూర్తిగా వేశారు. దీంతో రెండేళ్లుగా ప్రయాణికులు ఎండైనా, వానైనా బస్సుల కోసం రోడ్డు మీదే నిరీక్షించాల్సి వస్తోంది. ఇక సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ ఇబ్బందులతో బస్సులను ఎక్కడ ఆపుతున్నారో ప్రయాణికులకు అర్థం కావడం లేదు. దీంతో వృద్ధులు, వికలాంగులు, మహిళలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. జొన్నాడ సెంటర్ వద్ద పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే హైవే అధికారులు సోజ్యం చూస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరితగతిన పూర్తి చేయాలి




అనునిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే జొన్నాడ సెంటర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. మా తోటి ప్రయాణికులు ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసేందుకు చొరవ చూపాలి. - రాయుడు వెంకటేష్,చెముడులంక

నియంత్రణ లేని ట్రాఫిక్‌తో ప్రమాదాలు



జొన్నాడ సెంటర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ కు సరైన సూచికలు లేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత గుత్తేదారుతో సమీక్ష నిర్వహించి, పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుని, ప్రయాణికుల అవస్థలకు అడ్డుకట్ట వేయాలి. హైవే అధికారులు ఫ్లైఓవర్ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి. -దూలం రాంబాబు, బడుగువానిలంక

20025 మార్చి 31వ తేదీకి పూర్తిచేస్తామన్నారు



జొన్నాడ వద్ద ఫ్లైఓవర్ పనుల జాప్యంపై ఎంఎల్ఎ బండారు సత్యానందరావు హైవే అధికారులతో 2024 అక్టోబర్ 21న సమీక్ష సమావేశం నిర్వహించారు. హైవే అధికారులు 2025 మార్చి 31 నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేస్తామన్నారు. ఫ్లై ఓవర్ త్వరితగతిన పనులు పూర్తిచేసి, ప్రయాణికులకు సౌకర్యవంతమైన రహదారి అందజేయాలన్నారు. -గొడవర్తి బాబి, తెలుగు రైతు ప్రతినిధి, జొన్నాడ

ఉద్యోగ భద్రత కోసం సహకార ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వర రావు, సహకార సంఘాల ఉద్యోగుల రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు మాట్లాడారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలన్నారు. జిఒ నెంబరు 36ను షరతులు లేకుండా అమలు చేయాలని, ఉద్యోగ వయోపరిమితి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెంచాలని, 2019 వేతన సవరణ చేయాలని, డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటు చేయాలని, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, డ్యూటీ పద్దులను రద్దు చేయాలని, ఆడిట్ డూటీ పద్ధతి రద్దు చేయాలని, సహకార సంఘాలకు ఇన్‌కమం టాక్స్ పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని, సహకార సంఘాన్ని ప్రైవేటుపరం చేయవద్దని, షేర్ ధనంపై డివిడెంట్ చెల్లించాలని, డిసిసిబి డైరెక్టర్ లోన్స్ నిలుపుదల చేయాలని, షేర్ ధనంలో సంఘాలకు వాటా కల్పించి చెల్లించాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మేడిచర్ల రామలింగేశ్వర రావు, ఉప ప్రధాన కార్యదర్శులు కుంపట్ల అయ్యప్ప నాయుడు, మట్టపర్తి జయరామ్, కె.శ్రీనివాసరాజు, తోరం దొరాజీ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు వినతిపత్రం అందించారు.

ప్రజా సమస్యలకు పూర్తి పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో మీకోసంలో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఆర్ఒ బిఎల్ఎన్.రాజకుమారి, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు శివ శంకర్ ప్రసాద్, మధుసూదన్, ఎస్‌డిసి కృష్ణమూర్తితో కలిసి కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అర్జీదారుల నుంచి సుమారు 199 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో బాధ్యతారాహిత్యానికి తావులేకుండా, అంకిత భావంతో పని చేయాలన్నారు. పరిష్కార సరళిపై ప్రత్యేక ఫోకస్ పెట్టి మీకోసం కార్యక్రమ ఆశయ సాధన దిశగా పాటు పడాలన్నారు. పరిష్కరించిన సమస్యలను కూడా ప్రజలకు వివరించి, అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. సమస్యలపై అవసరమైతే పున్ణపరిశీలన చేస్తామన్నారు. మీ కోసం కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు మండల, వార్డు స్థాయిలోనే పరిష్కార మార్గాలు రీ ఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూపాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ డివిజన్, జిల్లా స్థాయిలలో అర్జీదారుల తాకిడిని తగ్గించాలని సూచించారు. మండల స్థాయి సమస్యలు డివిజన్ జిల్లా స్థాయిల్లో నిర్వహించే మీకోసం కార్యక్రమానికి రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అర్జీదారులు అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా మండల డివిజన్, జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.




రైతులకు మందులు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి

పశు వైద్య శిబిరాలు పాడిరైతుకు దోహదం

ప్రజాశక్తి-రావులపాలెం

పశు ఆరోగ్య శిబిరాలు పాడి రైతులకు ఎంతగానో దోహద పడతాయని జెడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ఊబలంక పశు వైద్యశాల వద్ద సోమవారం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కెరగడ్డ లక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతు పశువుల యోగక్షేమాలు తెలుసుకొనేందుకు ఉచిత పశు వైద్య శిభిరాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం పశు వైద్యులు 57 పశువులకు ఉచితంగా వైద్యం నిర్వహించి మినరల్ మిక్షర్ ప్యాకెట్లు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు ఎం.సాయి భాస్కర్, జెవిఒ ధనలక్ష్మి, ఎహెచ్‌ఎలు షాజహాన్, బాపిరాజు, పాడి రైతులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



కుష్టుపై అవగాహనా కార్యక్రమాలు

కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలను సోమవారం జిల్లాలో పలుచోట్ల నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం కలెక్టరేట్‌లో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు వ్యాధి అదనపు డిఎం అండ్ హెచ్ఒ సిహెచ్‌వి.భరత్ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



అంబాజీపేటలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది



అమలాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

అంబాజీపేట అంబాజీపేట పిహెచ్‌సిలో డాక్టర్ కెఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలంలోని అంగర పిహెచ్‌సిలో సోమవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం భీమనపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గాయపడిన కిరణ్‌ను పరామర్శిస్తున్న దళిత నాయకులు

దళిత యువకునిపై దాడి

మంత్రి అనుచరులం అంటూ దౌర్జన్యం

ప్రజాశక్తి-అమలాపురం

మండలంలోని పసుపల్లికి చెందిన దళిత యువకునిపై కొందురు దాడికి పాల్పడ్డారు. తాము మంత్రి అనుచరులమంటూ దౌర్జన్యం చేశారు. గంటి కిరణ్ ఎసి మెకానికర్. నారాయణపేటకు చెందిన యల్లమిల్లి హర్ష ఎసి రిపేరు కోసం కిరణ్‌ను సంప్రదించగా టైమ్ పడుతుందని చెప్పడంతో వెళ్లిపోయారు. అనంతరం అమలాపురం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వీధిలో మిర్చి బండి వద్ద కిరణ్ బజ్జీలు తింటుండగా హర్ష తన అనుచరులతో బండి వద్ద ఉన్నాడు. కిరణ్‌ను చూసి కారణం లేకుండా దుర్భాషలాడుతూ అనుచరులతో కలిసి పదునైన ఆయుధంతో దాడి చేశారు. తాను మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరుడనని చెప్పి గాయపరిచారు. గాయపడిన కిరణ్‌ను ఆయన సోదరుడు అమలాపురం ఏరియా హాస్పిటల్‌కు తరలించాడు. దళిత ఐక్యవేదిక కన్వీనర్ జంగా బాబూరావు, బిఎస్‌సి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొలమూరి మోహన్ బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతి రావు, విసికె పార్టీ జిల్లా కార్యదర్శి బొంతు రమణ బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కృషి

ప్రజాశక్తి-రాజోలు

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని శివారు గ్రామాలకు సైతం తాగునీటి ఎద్దటి నివారించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. సోమవారం వేగివారిపాలెంలో రూ.33.06 లక్షల ఒఎన్‌జిసి నిధులతో నిర్మించిన 60 వేల లీటర్ల వాటర్ ట్యాంక్, పొన్నమండ గ్రామంలో కందికట్లవారి గ్రూప్‌లో రూ.33.21 లక్షల ఒఎన్‌జిసి నిధులతో నిర్మించిన 90 వేల లీటర్ల కేపాసిటి గల వాటర్ ట్యాంక్‌లను ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, ఒఎన్‌సిజి ఈడి అసెట్ మేనేజర్ సంతనుదాసు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ గుడిమెల్లంక వాటర్ స్కీమ్‌కు రూ.5 కోట్ల వ్యయంతో గతంలో ప్రపోజ్ చేసిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ (ఆర్ఎఫ్ఎస్)ను త్వరితగతిన మంజూరు చేయాలని చేయాలని కోరారు. జెడ్‌పిటిసి మట్టా శైలజ, ఎంపిపి కేతా శ్రీనివాస్, గుండుభోగుల పెదకాపు, జి.శ్రీనివాస్, జాన్ వెస్లీ, ప్రవీణ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.



తాగునీటి ట్యాంకులను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వరప్రసాద్

పలు వార్డుల్లో పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం



లలితా నగర్ లో డ్రైనేజీ పరిశీలిస్తున్న కూటమి నాయకులు

రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను కూటమి నాయకులు అధికారులు కలిసి సోమవారం పరిశీలించారు. లలితా నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గుబ్బలవారిపేట, అంకం వారి వీధి, సూర్యనగర్ తదితర వార్డుల్లో శానిటేషన్, డ్రైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో పరిశుభ్రంగా, పచ్చదనం కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు, ఆయా వీధుల్లో డ్రైన్లు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన



కాట్రేనికోన పోలీసు స్టేషన్ వద్ద వైసిపి నాయకులు

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసులు పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైసిపి నాయకులు కోరారు. ఇటీవల పల్లంకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీ విషయమే జరిగిన ఘర్షణలో పోలీసులు ఏకపక్షంగా వైసిపికి చెందిన వారిపై కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు స్వగృహంలో సమావేశమై అనంతరం నాయకులందరూ కాట్రేనికోన ఎస్ఐ అవినాష్‌ను కలిసి జరిగిన సంఘటనను వివరించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ నాతి అలివేణి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని పల్లంకుర్రుకు చెందిన గెడ్డం చంద్రశేఖర్, వరసాల రామ్‌ప్రసాద్, పులుగు బాబి, చీకురుమిల్లి రాజశేఖర్ తొలగించి తమతో ఘర్షణకు దిగారని సర్పంచ్ భర్త నాతి సత్యనారాయణ ఫిర్యాదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి నేల కిషోర్ కుమార్, పాలెపు లక్ష్మీ ధర్మారావు, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు గంటి వెంకట సుధాకర్, మల్లాడి వీర బాబ్జి, యుచ్చిలి రవికుమార్, కాశి హనుమంతరావు, బీర సత్యనారాయణ, సాపే సూరిప్రకాష్ పాల్గొన్నారు.



మంత్రి సుభాష్‌ను సత్కరిస్తున్న నాయకులు

మంత్రి సుభాష్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల పనితీరు ఆధారంగా ప్రకటించిన రాంకుల్లో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రథమ రాంకు సాధించడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ మాట్లాడుతూ కృష్ణా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఎంఎల్ఎలు, ఎంపీలు, అధికారులను సమన్వయంతో ప్రగతి పథంలో నడిపి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా ఉత్తమ ర్యాంకు సొంత సాధించారన్నారు. ఈ సందర్భంగా ద్రాక్షారామం వచ్చిన మంత్రి సుభాష్‌కు ఆ పార్టీ నాయకులు రవ్వా భూషణం, పిల్లి నాగు, మేడిశెట్టి వాడపల్లి, తోట వెంకన్న ఘనంగా సత్కరించారు.



ఎంఇఒ గౌరీ శంకర్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఎంఇఒగా గౌరీశంకర్ నియామకం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఎంఇఒగా డి.గౌరీశంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పని చేసిన బి.రమణశ్రీ ఇటీవల ఉద్యోగ విరమణ చేయడంతో అమలాపురంలోని ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గౌరీశంకర్ సోమవారం ముమ్మిడివరం ఎంఇఒగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన గౌరీశంకర్‌కు ఎంఇఒ-2 ఆర్.ఉదయ భాస్కర్ స్వాగతం పలికారు.

నేరాలు ఘోరాలు

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వివాహిత అనుమానాస్పదంగా మతి చెందిన సంఘటన సోమవారం మూలపేట గ్రామంలో చోటు చేసుకుంది. కావాలనే తన కూతుర్ని చంపేశారని కొత్తపల్లి పోలీసులకు తల్లి గింజల లక్ష్మి ఫిర్యాదు చేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. మూలపేట గ్రామం ప్రకాష్ నగర్‌కు చెందిన గింజల బాల (25) అదే గ్రామానికి చెందిన రాచపల్లి ప్రసాద్ 8 ఏళ్ల క్రితం ప్రేమించి ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో భర్త రాచపల్లి ప్రసాద్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరిగుతున్నాయి. కావాలనే తన కూతురిని అత్తంటివారు సోమవారం ఉరివేసి చంపేసి వెంటనే ఆమె మృతదేహానికి ఖననం చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అయితే ఈ విషయాన్ని తారుమారు చేసేందుకు పలు ప్రయోగాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చిందని మృతురాల తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

1600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జి.రాగంపేటలో సోమవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. ఈ దాడులకు సంబంధించి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని తోటపేటలో నగల కోసం మహిళను హత్య చేసిన కేసులో నిందితుడిని అరెస్టు చేశామని ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ విలేకరులకు తెలిపారు. తోటపేటకు చెందిన దామిశెట్టి మహాలక్ష్మి ఒంటరిగా నివసిస్తోంది. పక్కనే గల నాగిరెడ్డి అప్పారావు నగల కోసం ఈ నెల 12న ఆమెను గొంతు నిలిపి హత్య చేశాడు. మృతురాలి అల్లుడు సురేష్ ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు నిందితుని అరెస్టు చేశారు. అతడి వద్ద మహిళ బంగారు గొలుసు, ఉంగరం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అప్పారావును రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వేగాయమ్మపేట వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మతి చెందాడు. వెలంపాలెంకు చెందిన కోనపల్లి జ్యోతి బాబు (38) తన స్కూటర్‌పై ద్రాక్షారామం నుంచి యానాం వైపు వెళుతుండగా వేగాయమ్మపేట మలుపు వద్ద స్కూటర్ అదుపుతప్పి పక్కనే ఉన్న పంట బోదెలోనికి బోల్తా కొట్టింది. దీంతో జ్యోతి బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. జ్యోతిబాబుకు భార్య ఉంది. బంధువుల ఫిర్యాదు మేరకు ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-రావులపాలెం

మండల పరిధిలోని రావులపాడు జాతీయ రహదారి సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం రావులపాడు వంతెన సమీపంలోని తుప్పల్లో సుమారు 35 ఏళ్ల వయసు గల వ్యక్తి మృతదేహం ఉన్నట్టు విఆర్ఒ ఫిర్యాదు చేయడంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. మృతుడు ఎరుపురంగు షర్టు, లేత గోధుమ రంగు కాటన్ ప్యాంటు ధరించి లారీ క్లీనర్, డ్రైవర్ అయి ఉండవచ్చన్నారు.

పంట కాలువలో మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-కాట్రేనికోన

బొబ్బర్లంక-పల్లంకుర్రు ప్రధాన పంట కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ అవినాష్ తెలిపారు. మృతదేహంపై ప్యాంటు మాత్రమే ఉందని, మృతుడి వయసు 35 ఏళు ఉంటుందని ఆయన తెలిపారు. ఎవరైనా అనుమానితులు ఉంటే కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్క్మి తెలిపారు.

చోరీపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని కొత్తూరు సెంటర్ చైతన్య సప్లయర్స్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా కియోస్క్ ఉంది. శుక్రవారం రాత్రి చైతన్య సప్లయర్స్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న సొరుగుతో ఉన్న బల్లను అపహరించారు. ఈ బల్ల సొరుగులో వినియోగదారుల పత్రాలు ఉన్నాయని సప్లయర్స్ అధినేత తెలిపారు. ఈ అంశంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు



ఎగసి పడుతున్న మంటలు

ఎడిబి రోడ్డులో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఏడిబి రోడ్డు వాలు తిమ్మాపురం రహదారిని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో ఉన్న ప్లాస్టిక్, ధర్మకోల్‌కు సంబంధించిన సామాగ్రి అగ్ని ప్రమాదానికి గురైంది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో మంటలు ఎగిసి పడటంతో రహదారిలో వెళ్లేవారు భయాందోళనకు గురయ్యారు. ఈ మంటలను ఆర్పేందుకు పెద్దాపురం, జగ్గంపేటలకు చెందిన మూడు అగ్నిమాపక వాహనాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. రాత్రి 9 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదు. పెద్దాపురం ఎస్ఐ వి మౌనిక సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు అగ్ని ప్రమాదానికి కారణమైన ఈ సామగ్రికి సంబంధించి ఎవరూ రాలేదన్నారు ఈ స్థలం యజమానిని పిలిపించి విచారణ జరుపుతామన్నారు.

పోటీల్లో విద్యార్థులకు 25 బంగారు పతకాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

చిత్రకళా పోటీలలో అమలాపురం మండలం పాలగుమ్మి ఉన్నత పాఠశాల విద్యార్థులు 25 బంగారు పతకాలు సాధించారని పాఠశాల హెచ్ఎం గుంట్రు వెంకటేశ్వరరావు తెలిపారు. కోనసీమ చిత్రకళా పరిషత్ ఇటీవల నిర్వహించిన 35వ అంతర్జాతీయ బాలల చిత్రలేఖనం వండర్ ఆర్ట్ వరల్డ్ పోటీలలో తమ విద్యార్థులు చిత్రలేఖనంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌కు విశిష్ట ఆచార్య పురస్కార్ అవార్డు అందజేశారు. కోనసీమ చిత్రకళా పరిషత్ 35 బ్రహ్మోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ చిత్రకారులు అందర్నీ ఒకచోట సమీకరించి ముద్రించిన పుస్తకంలో నరసింహ చంద్రకుమార్‌కు చోటు దక్కటంతో వారు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

గన్నవరపు శ్రీనివాసరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన గన్నవరపు శ్రీనివాసరావును వైసిపి మండల అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, పేరి శ్రీను, కొర్లపాటి కోటబాబు, మైలే ఆనందరావు, ఉందుర్తి నాగబాబు, దొమ్మేటి సత్యమోహన్, సుదాబత్తుల రాము, శీలం మోహనరావు, ఎంఎం.శెట్టి, మట్టపర్తి నాగరాజు, దంగేటి అబ్బులు, దంగేటి సూర్యనారాయణ, కుడుపూడి సత్తిబాబు, మట్టపర్తి హరి, వాకపల్లి శ్రీను, మట్టా వెంకటేశ్వరావు, పితాని వీరాస్వామి, మద్దింశెట్టి మల్లిబాబు, కాండ్రేగుల గోపి, జె.ఏడుకొండలు, నాగాబత్తుల రాజేష్, కాండ్రేగుల దుర్గ, గుబ్బల సురేష్, సరెళ్ల వెంకట్రావు, సిద్దాబత్తుల శ్రీను, గోసంగి స్వామి పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సత్కరిస్తున్న వైసిపి శ్రేణులు

భీమేశ్వరుని కల్యాణోత్సవాలపై సమీక్ష

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి కళ్యాణోత్సవాలపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 8 నుంచి 14 వరకూ జరిగే కళ్యాణ మహోత్సవాలపై అర్చకులు, వేద పండితులు, అభిషేక పురోహితులు, చండీ పారాయణులు నిర్వహించారు. నలుగురు దేవస్థాన సభ్యులతో వైదిక కమిటీ ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవాలు వైభవంగా జరపాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ కుమారి, పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మంత్రి సుభాష్

సమస్యల పరిష్కారం కోరుతూ అర్జీల దాఖలు

ప్రజాశక్తి -:పెద్దాపురం

స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోరుతూ ఏడుగురు అర్జీలను కార్యాలయ ఎఒ మాధవరావుకు అందజేశారు. ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించినట్లు మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ జి.ఉష, హౌసింగ్ ఎఇ శ్రీనివాస్, డిటి భానుకుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఫిబ్రవరి 3న అక్షరాభ్యాసాలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిలో వసంత పంచమి సందర్భంగా ఫిబ్రవరి 3వ తేదీన ప్రత్యేక పూజలు, సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రో.ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సామూహిక అక్షరాభ్యాసాలతోపాటు, ప్రసాద వితరణ జరుగుతుందని అన్నారు. కావున పరిసర గ్రామ ప్రజలు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు క్యాంపస్ ఇన్‌ఛార్జ్ పి.చక్రవర్తి ఫోన్ నెంబర్ 7731886664ను సంప్రదించాలని సూచించారు.

పలు చోట్ల అన్నదానం

ప్రజాశక్తి - తాళ్లరేవు, పెద్దాపురం

మండలంలోని జార్జిపేట గ్రామంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన జరిగింది. ఈ మహోత్సవాలకు ఆర్థిక సహకారం అందించిన గ్రామస్తులకు, దాతలకు కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పెద్దాపురం వరహాలయ్య పేటలో సోమవారం శ్రీరామ నామ నగర సంకీర్తన బృందం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు ముసిడిపల్లి పుల్లారావు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పట్టణంలో నెల రోజులపాటు నగర సంకీర్తన నిర్వహిస్తున్నామన్నారు. ముగింపు సందర్భంగా అన్నదానం, పేదలకు వస్త్రదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముసిడిపల్లి నాగన్న, షేక్ సుభాని, ముసిడిపల్లి చిన్న, తాండ్రంగి స్వామి, రాజా, గణేష్, కుమార్ పాల్గొన్నారు.

శశికళకు సావిత్రీ బాయి పూలే జాతీయస్థాయి పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ

సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని సదరన్ ప్రయివేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక సాంబమూర్తి నగర్ అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్ శశికళకు సావిత్రిభాయి పూలే జాతీయ పుస్కారాన్ని అందించారు. ఈ పురస్కారాన్ని ఎంఎల్‌సి కె.లక్ష్మణరావు చేతుల మీదుగా ఆమె అందుకున్నారు.

టిటిడిసిలో నేడు జాబ్ మేళా

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక టిటిడిసిలో నిరుద్యోగ యువతకు మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్, టీమ్ లీస్, డక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీల్లో 250 ఉద్యోగాలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏలేశ్వరం, జగ్గంపేట, ప్రత్తిపాడు ప్రాంతాల్లో బ్రాంచి రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్షిప్ మేనేజర్లు, ట్రైనీ కెమిస్ట్ ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ, బీఎస్సీ కెమిస్ట్రీ, బిజెడ్‌సి కెమిస్ట్రీ విద్యార్హత కలిగిన యువత అర్హులన్నారు. ఆసక్తి గల యువత మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు టిటిడిసి శిక్షణ కేంద్రంలో స్వయంగా హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు 9440756250, 9949156583 నంబర్లకు సంప్రదించాలని ఆమె కోరారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

పాత పెద్దాపురం రహదారిలో హజరత్ షేక్ మదీనా పాచ్చా ఔలియా, షా రహమతుల్లా ఔలియా సమాధి వద్ద సోమవారం రాత్రి ఉరుష్ గంధోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని సమాధిపై వస్త్రాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన ఉరుసు గంధోత్సవాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, దర్గా అధ్యక్షులు ఎండి లాయక్ అలీ, షేక్ బాబూలాల్, ఎండి ఆశిక్ అలీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఖాళీగా ఉన్న భూములు కబ్జాకు గురవుతున్నాయని, మిగులు భూములను స్వాధీనం చేసుకోవాలని నడిపూడి అంబేద్కర్ కాలనీ వాసులు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో గృహాలు నిర్మించుకోగా మిగిలిన భూములు నేటికీ నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని కొందరు కబ్జా చేసి నకిలీ పట్టాలు సృష్టించి ఎవరికి నచ్చిన రీతిలో వారు సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. మిగిలిన భూములపై సమగ్ర భూ సర్వే చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, నిజమైన పేద లబ్ధిదారులకు స్థలాలు మంజూరు చేయాలని కోరారు.



వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

ఓటు విలువపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-అయినవిల్లి

జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలో 9, 10 తరగతుల విద్యార్థులకు 'ప్రజాస్వామ్యంలో ఓటు విలువ' అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఎంఇఒ పెచ్చెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ముక్తేశ్వరం ఉన్నత పాఠశాలకు చెందిన పదం మంజు శ్రీ ప్రథమ స్థానం, కొండుకుదురు ఉన్నత పాఠశాలకు చెందిన వైఎన్ఎల్.తేజస్విని ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. వీరికిగైడు టీచర్లుగా జి.సాయి శ్రీనివాస్, డి.రామారావు వ్యవహరించారు.

అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలి

ప్రజాశక్తి-రావులపాలెం

నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అధికారులను ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ, పంచాయతీ రాజ్ శాఖ, పలు శాఖల అధికారులతో ఎంఎల్ఎ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.



సమస్య తెలుసుకుంటున్న ఎంపిడిఒ రాజు

వివాదాస్పద స్థలం పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక శ్రీనివాసనగర్‌లో వివాద స్థలంపై స్థానికుల ఫిర్యాదు మేరకు ఎంపిడిఒ ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఎ.రాజు సోమవారం పరిశీలించారు. పరిశీలన అనంతరం ఉభయపక్షాలతో చర్చలు జరిపారు. మంగళవారం కార్యాలయం వద్దకు ఇరువర్గాల వారిని హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు సిహెచ్.సుభాష్, గణేష్, డిజిటల్ అసిస్టెంట్ పట్టాభి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి రాంబాబు, లంకలపల్లి ఆంజనేయులు, అడబాల వీర్రాజు, స్థానికులు పాల్గొన్నారు.

రామచంద్రపురం డిఎస్‌పిగా రఘువీర్ నియామకం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం డిఎస్‌పిగా బి్ర రఘువీర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఏలూరు రేంజ్ డిఐజి కార్యాలయం నుంచి ఆయన శిక్షణ పూర్తి చేసుకుని ఇక్కడ నేరుగా డిఎస్‌పిగా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన డిఎస్‌పి డి.రామకృష్ణ రాజమండ్రి ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ కాగా అమలాపురం డిఎస్‌పి డిఎస్ఆర్.ప్రసాద్ ఇన్‌ఛార్జి డిఎస్‌పిగా బాధ్యతలు నిర్వర్తించారు. రఘువీర్ నియామకంతో ఇక్కడ ఖాళీ భర్తీ అయ్యింది.

వేలం ప్రకటన

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada

E.P. No. 53/2023 in **O.S. No. 828/2020**

Between:

Lankadi Adilakshmi ...DHr

AND

1. Vaidadi Ravikumar
2. Vaidadi Kameswari ...JDr's

పై నెంబరు అమలు గ్రంధములో DHr కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని షరతులకు లోబడి శ్రీ కోర్టు వారు ది. 05-02-2025వ సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు లగాయితు పై శ్రీ కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాట నందు పాల్గొని పాడుకొనవలెను. వివరములకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE

East Godavari District (At present Kakinada District), Kakinada Sub-Registry, Kakinada Municipal Corporation area, Kakinada Town, Yetimoga Revenue Ward No.25, D.No. 47-4-109/1, G+1 Storied Building, 80 square yards within the following boundaries.

EAST: House of Koppadi Dharma Rao. **SOUTH:** House of Malladi Suryanarayana. **WEST:** Pathway and House of Malladi Poshiyya. **NORTH:** House of Danduprolu Appa Rao.

Within the above boundaries 80 square yards G+1 Storied building with all easementary rights.

D.Hr Value : Rs. 6,00,000/-
Amina Value: Rs. 8,00,000/-
JDr's Value: Not given

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు, అడ్వకేట్స్
ఫ్లాట్ నెం. బి4, సుభద్ర ఆర్కేడ్,
దేవి నివాస్, భానుగుడి సెంటర్,
కాకినాడ, సెల్: 9849715132

క్రీడలతో మానసిక ఉల్లాసం : గంటి

ప్రజాశక్తి-కాట్రేనికోన

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు గంటి వెంకట సుధాకర్ పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా పది రోజులపాటు కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో బాబా యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకమ్మ చెరువు, రామస్వామి తోట, బాబా ఎలెవెన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో బాబా ఎలెవెన్ జట్టు విజేతగా నిలవడంతో వారికి రూ.పది వేల నగదుతో పాటు ట్రోఫీని బహూకరించారు. రన్నర్‌గా నిలిచిన వెంకమ్మ చెరువు జట్టుకు రూ.5000 నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలెపు లక్ష్మీ ధర్మారావు, నల్లా నరసింహమూర్తి, సంసాని నాగేశ్వరరావు, జగడం బాలయోగి పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీలో విజేతలతో గంటి సుధాకర్

దస్తావేజులు పడిపోయినవి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామానికి చెందిన తొరటి చిట్టి తల్లి అను నేను ది 02-01-2025 తేదీన నా యొక్క భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు నెంబర్ 1090/2003, ది. 10-07-2003 సంవత్సరం తేదీ పొలమునకు సంబంధించి ఆలమూరు రిజిస్టర్ ఆఫీసు నందు నా పేరు మీద రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు నా ఇంటి వద్ద నుండి తీసుకుని అంగర సెంటర్లో ఉన్న జిరాక్స్ షాపు వద్దకు వెళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

తోరాటి చిట్టి తల్లి, W/o. సుబ్బారావు
కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామం
సెల్ నెం: 93477 10388

ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

పినపళ్లలో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో రోగులకు సోమవారం ట్రస్ట్ చైర్మన్, ఆలమూరు సివిల్ కోర్ట్ ఎజిపి బూసి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ చేశారు. మొత్తం 52 మంది రోగులకు ఈ కళ్లజోళ్లను అందించారు. ట్రస్టు సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత సుభాష్, కూటమి నాయకులు వక్కపట్ల లక్ష్మణరావు, వంటిపల్లి సతీష్, ముప్పిరి వెర్రియ్య, ఎస్‌కె.అన్సారీ, కత్తుల పండు, పి.వెంకటేశ్వర్లు, నామాల సుబ్బారావు, జంగం రామారావు, తదితరులు పాల్గొన్నారు.



కళ్లజోళ్లు అందజేస్తున్న ప్రతినిధులు

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, నిడదవోలు పట్టణం, డి.నెం.13-12-98/1, కాపురస్తులు, **తాడేల మోహన్ సూర్య ఆకాష్ తండ్రి: రమణ**అను నాయొక్క **పాస్ పోర్టు నెం.పి7904564** ది.01.01.2025న నా యొక్క స్వగ్రామంలో అనగా నిడదవోలు బస్టాండ్ దగ్గర నుంచి మా ఇంటికి వెళ్ళుచుండగా దారి మధ్యలో నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

తాడేల మోహనసూర్య ఆకాష్, తండ్రి: రమణ
ఫోన్: 99850 35435

30 వరకూ ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు మండల పరిధిలో ఈ నెల 21 నుంచి 30 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేసినట్టు ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 21న పెదపట్నంలంక-1, 22న బి.దొడ్డవరం, 23న పాశర్లపూడి-1, 24న పాశర్లపూడిలంక, 27న లూటుకుర్రు, 28న ఆదుర్రు, 29న మగటపల్లి, 30న గోగన్నమఠం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేశామని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మడ అడవుల్లో ఫారెస్ట్ రేంజర్లకు శిక్షణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం కోరంగి అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని హైదరాబాద్‌కి చెందిన శిక్షణ ఫారెస్ట్ రేంజ్ అధికారులు సోమవారం సందర్శించారు. హైదరాబాదు డిప్యూటీ జిల్లా అటవీ శాఖ అధికారి వికె షాహు అధ్వర్యంలో వచ్చిన 34 మంది బృందానికి కాకినాడ ఫారెస్ట్ రేంజర్ వరప్రసాదరావు మడఅడవుల ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ సంచరించే పక్షులు, ఇతర జీవజాతులపై అవగాహన కల్పించారు. సెక్షన్ అధికారి కె.సిద్ధార్థ, కె.మహేష్, జి.గోపినాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

KAKINADA MUNICIPAL CORPORATION

'e' PROCUREMENT NOTIFICATION

Roc No. 40893/2024/E3, **Dated: 20-01-2025**

Tenders invited through ap e procurement platform for 03 works with an estimated contract value of **Rs. 24,35,452/-** from the eligible contractors in the following manner.

Three Works for an amount of Rs. 24,35,452/-

Last date and time for downloading bid documents : Dt.24-01-2025 upto 10-00 AM
Last date and time for submission of bids : Dt.24-01-2025 upto 10-30 AM

Tender Inviting Authority :
Commissioner, Municipal Corporation, Kakinada
Mail: kkd_mplcorp@yahoo.com
Call Centre Phone: 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **BHAWNA,** *I.A.S.,*
Commissioner
MUNICIPAL CORPORATION
KAKINADA

అన్న క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక మెయిన్ రోడులో ప్రతివారం దాతల సహకారంతో నిర్వహించే అన్న క్యాంటీన్‌లో సోమవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొని భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు ఆరాధించే నాయకుడు ఎన్‌టిఆర్ ఇచ్చిన ఆశయంతో సిఎం చంద్రబాబు నాయుడు రూ.5 రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందిస్తున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో గత మూడేళుగా ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనికి దాతల సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ వారం కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు ఆర్థిక సాయంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, తోట గాంధీ, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, బూపాలపట్నం, ప్రసాద్ దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

గ్రామపంచాయతీ కార్యాలయము, గాడిమొగ

కొటేషన్ ప్రకటన తేది.20-01-2025

ది. 25-01-2025 సం॥రము తేది శనివారం మధ్యాహ్నం 1.00 గంటల నుండి 2.00 గంటల సమయము నందు కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, గాడిమొగ గ్రామపంచాయతీకి అవసరమైన ఈ క్రింది వివరించిన యంత్ర సామగ్రి మరియు ఆటోమొబైల్స్ వాహనములు కొటేషన్ ద్వారా సప్లై చేయుటకు కొటేషన్ కోరబడుచున్నవి. సదరు కొటేషన్లను గాడిమొగ గ్రామపంచాయతీ కార్యాలయము నందు పంచాయతి కార్యదర్శి వారికి అందజేయవలననియు మధ్యాహ్నం 2.00 గంటల సమయము తరువాత వచ్చు కొటేషన్లు స్వీకరించబడవనియు, పంచాయతీకి వచ్చిన కొటేషన్లు కొటేషన్ దారుల సమక్షములో తక్కువ కొటేషన్ ఎంపిక చేసి శ్రీ జిల్లా పంచాయతీ అధికారి, కాకినాడ జిల్లా, కాకినాడ వారి నుండి అనుమతి ఉత్తర్వులు పొంది వర్క్ ఆర్డర్ ఇవ్వబడుననియు, సప్లై చేయు కొటేషనుదారులకు నిధుల లభ్యతను బట్టి బిల్లులు సొమ్ము ఈ గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి చెల్లించబడునని తెలియపరచడమైనది.

వ.నెం.	యంత్ర సామాగ్రి/ ఆటోమొబైల్ వాహనం	సప్లై చేయు సంఖ్య
1	63 KV జనరేటర్లు	2
2	వాటర్ ట్యాంకర్లు 5000 లీ॥ కెపాసిటీ గలవి	2
3	వాటర్ ట్యాంక్ ట్రైర్లు	4
4	మీటింగ్ చైర్స్ (నెట్ స్టీల్)	20
5	ఐరన్ బీరువాలు	4
6	ఐరన్ ర్యాక్‌లు	4
7	మీటింగ్ టేబుల్స్ 3×6	3
8	టేబుల్ గ్లాస్	4
9	UPVC పార్టిషన్ విత్ డోర్స్	1

సం/- **కామాడి గోవలక్ష్మి,** సర్పంచ్
గ్రామపంచాయతి - గాడిమొగ
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా

సం/- **కె.వెంకటరత్నం,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతి - గాడిమొగ
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా